




## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**పొదలకూరు :** పొదలకూరులోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌టి లబ్ధిదారులకు హౌసింగ్ తాలూకా చెక్కులను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి పాలనలో ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు ఇచ్చారన్నారు. వైసిపికి సంబంధం చినవారికి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకుంటామని ముందుకొచ్చిన వారందరికీ స్థలంతో పాటు, ఇల్లును మంజూరు చేసినట్లు తెలిపారు. సోమిరెడ్డి తన జీవితం సర్వేపల్లికే అంకితం అంటున్నారని.. ఆయన జీవితం సర్వేపల్లి దోపిడీకే అంకితం అంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,సోమా అరుణ, తహశీల్దార్ వీర వసంత్ కుమార్, ఎంపిడిఒ నగేష్ కుమారి ఉన్నారు.



చెక్కులు అందజేస్తున్న మంత్రి

# పెన్నా డెల్టాలో 2.20 లక్షల ఎకరాలకు నీరు..!



ఐఎబి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పక్కన కలెక్టర్ హరినారాయణ్

- ఈనెల 20 నుంచి విడుదల
- తాగునీటి అవసరాలు తీర్చుతాం
- ఐఎబిలో నిర్ణయం

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

పెన్నా డెల్టా పరిధిలో 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి కాకాణి గోవర్ధన్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి మీటింగ్ హాల్లో ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశం కలెక్టర్ హరినారాయణ్ అధ్యక్షత నిర్వహించారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టులోని నీటి నిల్వలు, ఏయే పంటకు నీరు ఇవ్వాలనే విషయమై ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్, తెలుగుగంగ ఇఇ కె. హరినారాయణరెడ్డి వివరించారు. సోమశిలలోని 29.859 టిఎంసిలు, కండలేరు 11.811 టిఎంసిల నీరుందని, తెలిపారు. సోమశిలలో 7.359 టిఎంసిలతో కేవలం 66,231 ఎకరాలకు నీరు ఇవ్వగలమని, కండలేరులో నీటి నిల్వలు లేవని అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ విషయమై వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కందుకూరు ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి. శ్రీరాములు, ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, రైతునాయకులు కోటిరెడ్డి, బెజవాడ గోవింద్‌రెడ్డి, బి.వెంకటేశ్వర్లు తమ అభిప్రాయాలు తెలియజేశారు. నీటి వృథా చేశారని, డెల్టా, నాన్‌డెల్టా కాకుండా అందరికీ నీరు విడుదల చేయాలని కోరారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఐఎబి నిర్ణయాన్ని తెలియజేశారు. సోమశిల పరిధిలో పెన్నా డెల్టా కింద ఉన్న సుమారు 2.20 లక్షల ఎకరాలకు సాగు నీటిని కేటాయిస్తూ కమిటీ తీర్మానించినట్లు తెలిపారు. నీటి లభ్యతను బట్టి నాన్ డెల్టా ప్రాంతానికి సాగు నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవడం తెలిపారు. జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా అందిస్తామన్నారు. ప్రస్తుతం నెలకొని ఉన్న వాతావరణ పరిస్థితుల కారణంగా జిల్లాలో 51 శాతం మేర తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన జిల్లాలో పూర్తి స్థాయిలో మొదటి పంటకు సాగు నీరు ఇచ్చే పరిస్థితి కొంత ఇబ్బందిగా ఉన్నందున, ఈ సమావేశంలో శాసన సభ్యులు, నీటి సంఘాల సభ్యుల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా సోమశిల, కండలేరు రెండు ప్రధాన జలాశయాలు జిల్లాలో ఉన్నాయన్నారు. సంగం, నెల్లూరు బ్యారేజీ నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. సంగం బ్యారేజి నిర్మాణానికి కషి చేసిన కీర్తిశేషులు నేత మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున సంగం బ్యారేజికి నామ కారణం చేయడం జరిగిందన్నారు. సోమశిల ప్రాజెక్ట్ విస్తరించడంలో గాని, కండలేరు రిజర్వాయర్ రావడంలో గాని కషిచేసిన కీర్తిశేషులు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరును నెల్లూరు బ్యారేజికి పెట్టడం జరిగిందన్నారు. సాగు నీరు ఈ నెల 20వ తేదీ నుంచి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ ఎం. హరి నారాయణన్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో వ్యవసాయ, జల వనరుల శాఖలను సమన్వయం చేస్తూ తాగునీటి అవసరాలను కూడా తీర్చుకుంటూ సాగు నీటిని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కందుకూరు ప్రాంత రైతాంగానికి రాళ్లపాడు ప్రాజెక్ ప్రధాన రిజర్వాయర్ అని, సోమశిలా ప్రాజెక్ట్ నుంచి ఈ ప్రాజెక్టు కు 1.5 టి.ఎం.సి నీటిని కేటాయించడం జరిగిందని, కేటాయించిన నీటిని సక్రమంగా విడుదల చేయాలన్నారు. రాళ్ల పాడు ప్రాజెక్ట్ పరిధిలో అనేక చెరువులకు మరమ్మతులు చేయించాల్సిన పరిస్థితి ఉందని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, సమావేశం దష్టికి తీసుకొచ్చారు.

## సహకార బ్యాంకు సేవలు విస్తృతం : కాకాణి

**నెల్లూరు :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను విస్తృతం చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సహకార రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వారం రోజులపాటు నిర్వహించే సహకార వారోత్సవాల్లో సహకార బ్యాంకుల సేవలను విస్తతంగా ప్రచారం చేయాలని సూచించారు. సహకార బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన నేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే, 195 కోట్లతో షేర్ క్యాపిటల్ కేటాయించి సహకార రంగానికి చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును లాభాలబాట పట్టించిన చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ, పాలకమండలి సభ్యులు, అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవలికి సహకార కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో మంత్రి పేరుతో ఖాతాను ప్రారంభించగా, మంత్రికి బ్యాంకు పాస్ బుక్, డెబిట్ కార్డును చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ అందజేశారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ, సిఇఒ సరిత, జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, నాబార్డ్ జిఎం రవి సింగ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ముక్కాల ద్వారకానాథ్ ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

# ప్రభుత్వాన్ని రైతులు ఛీ కొడుతున్నారు..!

"ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారు... 50 ఏళ్లలో తొలిపంటకు నీరు ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు.. అధికారుల మధ్య సమన్వయం లేదు..20 టిఎంసిల నీరు వృథా చేశారు... పనులు ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వకపోవడంతో వెళ్లిపోయారు. .రాష్ట్ర ప్రభుత్వ అన్ని వ్యవస్థలను నాశనం చేసింది... అందులో ఇరిగేషన్ కూడా ఒక్కటి...జిల్లాలో అభివృద్ధి పనులు జరగడం లేదు... రైతులకు కనీసం సాగునీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది " అంటూ నాలుగేళ్ల తరువాత సభలో ప్రజా వాణి వినిపించింది. ఇప్పటి వరకు అధికారపార్టీ నేతలే ఉండడంతో ఎక్కడా ప్రజా సమస్యలు వెలుగులోకి రాలేదు. మంగళవారం జరిగిన ఐఎబి సమావేశం ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు..

- 20 టిఎంసిలు నీరు ఏం చేశారు..
- ఐఎబిలో నిప్పులు చిమ్మిన 'ఆనం'
- టిడిపి నేతల ధర్నా, అరెస్ట్
- నాలుగేళ్ల తరువాత సభలో ప్రజావాణి
- అందరికీ సాగునీరివ్వాలి- ఎపి రైతు సంఘం

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశం మంగళవారం స్థానిక జెడ్పి సమావేశ మందిరంలో జరిగింది. 2019 వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతా వైసిపి ప్రజా ప్రతినిధులే కావడంతో ప్రజల సమస్యలు వెలుగులోకి రాలేదు. అంతా బాగు బాగు అంటూ వెళ్లిపోయారు. ఒక వేళ సమస్యలున్నా పార్టీకి వ్యతిరేకంగా ఒక్క ఎంపి, ఎంఎల్ఎ నోరు విప్పలేదు. తేనీటి విందు తీసుకొని వెళ్లిపోయే పరిస్థితులుండేవి. ఐఎబి సమావేశ మందిరం వద్ద టిడిపి నేతలు ధర్నాకు పిలుపు నిచ్చారు. కోవూరు టిడిపి నేత పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సమావేశాన్ని అడ్డుకోడానికి ప్రయత్నం చేయడంతో పోలీసులు అరెస్ట్ చేసి, ఐదో నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. సోమశిల, కండలేరు జలాశయంలో ఉన్న నీటిని ఎలా పంపిణీ చేయాలనే విషయమై ప్రజా ప్రతినిధుల అభిప్రాయాను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోరారు. అధికారపార్టీ నేతలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, రామ్‌రెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, మహీధర్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డిలు తమ ప్రాంతానికి సంబంధించిన విషయాలు ప్రస్తావించారు. ఇటీవల వైసిపి నుంచి బయటకొచ్చిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. కోటంరెడ్డి మాట్లాడుతూ 15 టిఎంసిల నీరు వృథా చేశారని, దీనిని విచారణ జరపాలని కోరారు. రెండో పంట కేవలం లక్ష ఎకరాల్లో సాగుచేశారని, ఇందుకోసం భారీగా నీరు ఖర్చు చేశారని విమర్శించారు. సుమారు రూ.2800 కోట్లు రైతులు నష్టపోయారని తెలిపారు. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామానారాయణరెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చిమ్మారు. గంట సేపు ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. నాలుగేళ్ల అధికారపార్టీ నేతగా నోరు మెదపని ఆయన పార్టీ నుంచి బయటకు రావడంతో ఆయన మనస్సులోని అన్ని భావాలను బయటపెట్టారు. ప్రభుత్వం ఒక్క పనిచేయడం లేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వ్యవస్థలను ఈ ప్రభుత్వం నాశనం చేసిందని, అందులో ఇరిగేష్ శాఖ ఉందన్నారు. అధికారులు సమన్వయం లేక జిల్లాలో సాగునీటికి ఇబ్బంది చేశారని విమర్శించారు. జిల్లా ప్రజలు ఛీ కొడుతున్నారని, ప్రజల ముందు ప్రజా ప్రతినిధులు తల దించుకుంటున్నారన్నారు. సోమశిల, కండలేరు, సంగం, నెల్లూరు బ్యారేజీలను కాపాడు కోలేని పరిస్థితులున్నాయన్నారు. కాంట్రాక్టర్లు డబ్బులు ఇవ్వకపోవడంతో ఎవరూ పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనం మాట్లాడు తున్నంత సేపు మంత్రితోపాటు, అధికారులు మౌనంగా ఉండిపోయారు. తొలిసారి ప్రజా సమస్యలపై ఘాటైన చర్చ సాగింది. రైతు సంఘాల నేతలు తమ అభిప్రాయాను కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు..



ఐఎబి సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ 'ఆనం'

**అన్ని ప్రాంతాలను నీరు ఇవ్వాలి ఏపి రైతు సంఘం**

పెన్నా డెల్టాకు 2.20 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పారని, అలాగే మిగిలిన కాలువకు సాగునీరు ఇవ్వాలని ఎపి రైతు సంఘం నాయకులు పి. శ్రీరాములు, చంద్ర రాజగోపాల్ సభలో ప్రస్తావించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. 60 సంవత్సరాల్లో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదన్నారు. దఫాలు వారీగా నీరందించాలన్నారు. లస్కర్లకు జీతాలు ఇవ్వకుండా ఎలా పనిచేయిస్తారని ప్రశ్నించారు. జక్కా వెంకయ్యఉన్న సమయంలోనే సాగునీటి విషయంలో అనేక అంశాలు చెప్పారని, వాటిని పాటిస్తే జిల్లాలో రైతులకు మేలు జరుగుతుందని కోరారు. ప్రభుత్వం ఐఎబి తీర్మానం పేరుతో చేసిన నిర్ణయాన్ని వారు వ్యతిరేకించారు. 20 టిఎంసిలు సమ కూర్చు కొని, 3 లక్షల ఎకరాలకు, అన్ని ప్రాంతాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు...



మంత్రి కాకాణికి రైతు సంఘం నేతలు చంద్ర రాజగోపాల్, పి. శ్రీరాములు వినతిపత్రం అందజేస్తున్న దశ్యం

**టిడిపి నేతలు అరెస్ట్ సోమిరెడ్డి పరామర్శ**

ఐఎబి సమావేశం వద్ద ధర్నా నిర్వహిస్తున్న టిడిపి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో ఉంచిన వారిని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పంటలు పండాలంటే తుపాన్ రావాలి. ధాన్యానికి ధర రావాలంటే రష్యా ఉక్రెయిన్ల మధ్య యుద్ధం జరగాలని ప్రశ్నించారు. 20 నెలలుగా లస్కర్లకు జీతాలు చెల్లించకుండా నీటియాజమాన్యాన్ని గాలికొదిలేశారన్నారు. 70 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా పెన్నార్ డెల్టాకు నీరు ఇవ్వలేమని చెప్పే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. నీళ్ల అడిగేందుకు వచ్చిన రైతులపై పోలీసుల తీరు దుర దష్టకరమన్నారు.



టిడిపి నేతలను పోలీసు స్టేషన్‌లో పరామర్శిస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

## పేదలకు ఆహారం పంపిణీ

**ప్రజాశక్తి-కందుకూరు :** శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దాసరిపాలెంకు చెందిన కే.కే.కంచర్ల వెంకటేశ్వర్లు కుమారుడు కే.కే శ్రీని వాసులు జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణ వీధుల్లోని యాచకులు, నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

**ప్రజాశక్తి-కందుకూరు :** ఈనెల 15తేది ఉదయం 8:30 నుండి 01:00 గంట వరకు 11 కె వి విజిపి ఫీడర్‌లో లైన్ కు తగిలే చెట్ల కొమ్మలు తొలగించేందుకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేస్తున్నట్లు కందుకూరు టౌన్ ఎఇ నరసింహారావు తెలిపారు. ఈ ఫీడర్ కింద ఉన్న ఉన్న తూర్పు వడ్డీపాలెం, తూర్పు కాలిపాలెం, తూర్పు కమ్మ పాలెం, మారెమ్మ మిట్ట ప్రాంతము, దివి లింగయ్య నాయుడు ఇంటి ప్రాంతము, సబ్ కలెక్టర్ ఆఫీస్, కోటారెడ్డి నగర్, ఆది ఆంధ్ర కాలనీ, క్లబ్ రోడ్ ప్రాంతాల్లో సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక


**ప్రజాశక్తి-నెల్లూరు :** స్థానిక దర్గామిట్ట బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభను కనపరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి. సుధీర్ బాబు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకొని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఖాధీ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 2 నుంచి నవంబరు 15వ తేదీ వరకూ ఖాధీ మహోత్సవ కార్యక్రమాలను జిల్లాలోని పలు పాఠశాలల్లో నిర్వహిం చారన్నారు. పలు అంశాలలో విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబ రిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కమ్యూ నిటి మొబలైజేషన్ అధికారి కె.పెంచలయ్య, డిసిఇబి సెక్రటరీ రామ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి హమీద్, మురళీధర్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉన్నారు.

## దళితులపై దాడులు దారుణం : టిడిపి

**ప్రజాశక్తి-కందుకూరు :** ఎపికి జగన్ మోహన్ రెడ్డి అవసరం ఎందుకో వైసిపి నాయకులు సమాధానం చెప్పాలని టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోష్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడిని చేసి చంపినందుకా ? అని ఆయన ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా , పులివెందుల నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మపై అత్యాచారం చేసి అతి కిరాతకంగా చంపితే దోషులకు శిక్షపడకుండా కాపాడినందుకా అని ప్రశ్నించారు.

## వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం

**ప్రజాశక్తి-కందుకూరు :** వైసిపి పరిపాలనలో ఎక్కువగా నష్టపోయింది బిసిలేనని, వారంతా ఐకమత్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తమ సత్తా ఏమిటో చూపాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బిసిలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై జిల్లా టిడిపి బిసి విభాగం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నెల్లూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబంధించి బిసిలను సమాయత్తం చేసేందుకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నేతలంతా మంగళవారం సమావేశ మయ్యారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కె. పోలిశెట్టి, రాష్ట్ర ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి. లక్ష్మణరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నం దయాకర్ గౌడ్, ఇతర బీసీ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు, దివి శివరాం మాట్లాడారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కష్ణ, గుడ్లూరు మండలం బీసీ సెల్ అధ్యక్షుడు గద్దగుంట శ్రీనివాసులు, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, కొమరగిరి రమణయ్య, జాజుల కొండయ్య, తిరుపతి బుల్లయ్య, మద్దసాని శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# అవగాహనతో మధుమేహం దూరం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎన్ అచ్చుత్

**ప్రజాశక్తి-నెల్లూరు :** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా బుజబుజనెల్లూరు ప్రాంతంలోని జిల్లా పిఎంపి కార్యాలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ మాధవ్ డయాబెటిస్ సెంటర్, లక్ష్య డెంటల్ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నిర్ధారణ రక్తపరీక్షలు , అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కన్సల్టెంట్ ఎండోడాంటిస్ట్ డాక్టర్ అచ్యుత్ మాట్లాడుతూ అవగాహనతో మధుమేహాన్ని నియంత్రించు కోవచ్చన్నారు. డాక్టరు.గొల్లా కళ్యాణ్ మాట్లాడుతూ మధు మేహంను వైద్య పరిభాషలో డయాబెటిస్ మెల్లిటస్ అని పిలుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ రక్తంలో చక్కెర స్థాయలను క్రమం తప్పకుండా పరీక్షించు కోవాలన్నారు. బుజబుజ నెల్లూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు షుగర్ వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ పిగిలం నరేష్, జిల్లా పీ.హెచ్.పీ కన్వీనర్ శాఖవరపు వేణుగోపాల్, కో.కన్వీనర్ షేక్ సత్తారు, పీ.హెచ్.పీ నాయకులు జి.శేషయ్య, డి.శ్రీనివాసులు, యస్. నాగరాజు, మధుసూదన్, సాయి, సుబ్బయ్య ఉన్నారు.

**'నారాయణ'లో అవగాహన**

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ వైద్యశాలలో మంగళవారం చక్కెర వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 50 శాతం మంది డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హార్ట్‌ఎటాక్, బ్రెయిన్‌స్ట్రోక్, క్యాన్సర్, రోడ్డు ప్రమాదాల వల్ల మృతి చెందుతున్నారన్నారు. వీటన్నింటిని నుంచి ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాన్ కమ్యూనికబుల్ డిసీజస్ పేరుతో ఒక ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎండ్రోక్రైనాలజిస్ట్ డాక్టర్ టి.సునంద, నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహదినోత్సవాన్ని పురస్కరించుకొని సమగ్ర డయాబెటిక్ ప్యాకేజిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ సేవలు డిసెంబరు 14వ తేది వరకు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు 7331170063 నెంబర్‌కు సంప్రదిం చాలన్నారు. నారాయణ హాస్పిటల్ ఏజిఎం ఎసి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజులు కావలి, గూడూరు, ఆత్మకూరు పట్టణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు పి. శ్రీనివాసులరెడ్డి, అడిషనల్ డిఎం అండ్‌హెచ్‌ఓ ఖాదర్‌వల్లి, నారాయణ డిప్యూటి మెడికల్ సూపరిం టిండెంట్ డాక్టరు అరుణకాంత్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టరు చంద్రబాబు ఉన్నారు.




'నారాయణల'లో అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో..

డయాబెటిక్ అనేది ఒక ప్రధాన అనారోగ్య సమస్యగా ఏర్పడిందని ఎండోక్రినాలజిస్టు డాక్టరు ఎం.వి.రామమోహన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజారోగ్యవేదిక ఆధ్వర్యంలో డాక్టరు జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ' మధుమేహ వ్యాధిపై అవగాహన..నివారణ' అన్న అంశంపై సదస్సు నిర్వహిం చారు. ఎండోక్రినాలజిస్టు డాక్టరు ఎం.వి. రామమోహన్ పాల్గొని ప్రసంగించారు. డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు బి.రాజరాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఎం.వి.రామమోహన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చక్కెర వ్యాధిగ్రస్తుల సంఖ్యతో పోల్చుకుంటే 17 శాతం మంది మనదేశంలోని వారే కావడం అన్నది ప్రతిఒక్కరిని భయాందోళనలకు గురిచేస్తుందన్నారు. ఇటువంటి అనారోగ్య సమస్యపై ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు ఎం.వి. రమణయ్య, ప్రజారోగ్యవేదిక జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసరావు ఉన్నారు.




# పలుచోట్ల బాలల దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి పాల్గొని బాలల దినోత్సవ ప్రాధాన్యతను తెలిపారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కేఎం సుభాని బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూనెహ్రూకి పిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజుని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ఆర్ ఐ విజయలక్ష్మి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**వలేటివారిపాలెం :** మండలంలోని బడేవారిపాలెం ఎంపిపి స్కూలు, అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎంపిపి స్కూల్లో జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి హెచ్‌ఎం మాలకొండయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. డ్యాన్సు తదిత సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ అధికారులు చిన్నారులచే కేక్ కట్ చేయించి దేశ నాయకుల వేషధారణలు వేయించారు. సిడిపిఒ శర్మిస్ట, సూపర్‌వైజర్ సునీత, హెచ్‌ఎం మాలకొండయ్య అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నార.

**నెల్లూరు :** బ్రిటీష్ పాలకుల బానిసత్వంలో మగ్గిపోతున్న భారతీయులకు విముక్తి కల్పించిన జాతీయ నేతల్లో నెహ్రూ ఎనలేని కృషి చేశారని డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మద్రాసు బస్టాండు కూడలిలో ఉన్న పండిడ్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహం ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ అందించిన సేవలు ఆయన చేసిన కషి దేశ విదేశాల్లో నేటికి ఎవరూ చేయలేని సాహసమని అభివర్ణించారు. పిసిసి ఉపాధ్యక్షులు సి.వి.శేషారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు తలారి.బాల సుధాకర్, పిసిసికార్యదర్శి నట్రంభాక మోహన్,నియోజకవర్గ ఇన్ఛార్జీలు షేక్.ఫయాజ్, దుద్దుకూరు. రమేష్ నాయుడు,కిసాన్ సెల్ అధ్యక్షులు ఏటూరి.శ్రీనువాసులు రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్ ఉన్నారు.

**కొండాయపాలెంలో :** స్థానిక కొండాయపాళెం ప్రాంతంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ప్రధానో పాధ్యాయులు ఎం.భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.మురళీమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

## మామిడి మొక్కలు తొలగింపుపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-గుడ్లూరు :** గుడ్లూరు ఎస్‌సి కాలనీ సమీపంలో ఉన్న డి బ్రహ్మయ్య పొలంలో 56 మామిడి మొక్కలు అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పీకేశారు. మామిడి మొక్కలు పీకివేసిన దృశ్యాన్ని చూసిన బాధితుడు స్థానిక పోలీస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. 216 నెంబర్ గల సర్వే భూమిలో ఎకరం 15 సెంట్లు భూమిలో మూడు నెలల కిందట ఉన్న మామిడి మొక్కలు పీకి వేయడంతో బాధితుడు లబోదిబోమని రోధించాడు.మామిడి మొక్కల పీకివేతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనన్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**నెల్లూరు :** ఎవరూ దోచుకోలేనిది విద్య ఒక్కటేనని, అటువంటి విద్య పుస్తకాలు, గ్రంథాలు పఠనం ద్వారా చరిత్రను తెలుసుకొనే అవకాశం ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద పేర్కొన్నారు. స్థానిక స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను మంగళవారం ప్రారం భించారు. తొలుత నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాలను పురస్కరిం చుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జ్యోతిని వెలిగించి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద మాట్లాడారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడారు. డిప్యూటీ లైబ్రేరియన్ ప్రసాద్, జిల్లాలోని వివిధ ప్రాం తాల గ్రంధ పాలకులు, ఉపాధ్యాయులు సతీష్ ఉన్నారు.



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద

**కందుకూరు :** 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల సందర్భముగా మంగళ వారం నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహిచారు. విద్యార్థులకు దేశభక్తి గేయాలు ,పాటల పోటీలు నిర్వహించారు .ముఖ్యఅతిథిగా కందుకూరు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ హాజరయ్యారు. కందుకూరు ఎంఇఒ సుబ్బారెడ్డి, బాయ్స్ హై స్కూల్ హెచ్‌ఎం నరసింహమూర్తి , తెలుగు పండిట్ జి వెంకటేశ్వర రావు ఉన్నారు.

**ఉలవపాడు :** ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ వేడుకలు జరుపుకున్నట్టు గ్రంథ పాలకులు కోటేశ్వరరావు తెలిపారు. ప్రధాని పండిట్ జవహలార్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు.మండల విద్యాశాఖ అధికారి 2 రమణయ్య పాల్గొని మాట్లాడారు

## 'మా నమ్మకం నువ్వే జగన్'

**ప్రజాశక్తి-కందుకూరు :** మండలంలోని కొండముడుసుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో "మా నమ్మకం నువ్వే జగనన్న" ఎపికి జగనే ఎందుకు కావాలంటే" అనే కార్యక్రమాలను ఆ మండల వైసిపి అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు , కందు కూరు మండల జెసిఎస్ కో-ఆర్డినేటర్ చీమల వెంకట రాజా అధ్యక్షతన మంగళ వారం ప్రారంభించారు. అనంతరం గహసారథులు, వాలంటీర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి వైసిపిజెండాను ఆవిష్కరించారు. మండలంలోని కొండముడుసుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా "సంక్షేమ పథకం బోర్డు"ను యొక్క నోడల్ అధికారి ఇఒపిఆర్‌డి చంద్రసెన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కందుకూరు మండల ఎంపిపి ఇంటూరి సుశీల , జెడ్‌పిటిసి తొట్టెంపూడి అనసూయమ్మ , కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, జీ.మేకపాడు సర్పంచ్ జి.బ్రహ్మయ్య, పార్టీ నాయకులు మాజీ ఎయంసి చైర్మన్ తోకల కొండయ్య ఉన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

**ప్రజాశక్తి-కందుకూరు :** ఒంగోలు లోని క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజ్ఞాన సంస్థల సందర్శనలో భాగంగా కందుకూరు కెవికెను మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు మాట్లాడు తూ వ్యవసాయ అనుబంధ రంగాలలో విద్యార్థులకు గల ఉపాధి అవ కాశాలను వివరించారు. వ్యవసాయ యంత్ర పనిముట్ల ఆవిష్కరణ, సాంకేతిక సమాచారన్ని చేరవేయడానికి నూతన ఐటి వినియోగం, ఆన్లైన్ లో రైతులు పండించిన ఉత్పత్తులను అమ్ము కోవడంలో, రైతులకు ఐటి ద్వారా నూతన సాంకేతిక సమాచారాన్ని తెలియ జేయడంలో మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు వ్యాపారంగా మలచుకొని ఉపాధి అవకాశలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులకు కెవికె లో వున్న వివిధ రకాల ప్రదర్శన క్షేత్రాలను చూపించి వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు జనార్ధన్, కెవికె సిబ్బంది ఆశ్విని, జ్యోతిర్మయి ఉన్నారు.

## ప్రజారక్షణ భేరి జయప్రదానికి పిలుపు

**ప్రజాశక్తి-బిట్రగుంట** : విజయవాడలో ఎంబి స్టేడియంలో బుధవారం జరిగే ప్రజారక్షణ భేరి మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. మండలంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం ప్రజారక్షణ భేరి గోడ పత్రికలను మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్కె అన్వర్ భాషాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ నెలకొన్న పరిస్థితులను మనందరినీ కలవరపరిస్తున్నా యన్నారు. ఆటో యూనియన్ నాయకులు కుమార్, సిఐటియు సభ్యులున్నారు.

## రాజ్యాంగబద్ధ పాలన లేదు..

**ప్రజాశక్తి-కోవూరు** : కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగడం లేదని సిపిఐ నాయకులు నంది పోగు రమణయ్య అన్నారు. మంగళవారం కోవూరు బజార్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని మాస్కులు అడిగినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా మార్చేసింద న్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సిపిఎం నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో సహజ వనరుల మింగుతూ అడిగిన వాళ్లపై దాడులు చేస్తూ నాన్‌బెయిలబుల్ కేసులు పెడుతున్నారన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంజి ఖాసీం, చేతివృత్తిదారుల నాయకులు గుంజి దయాకర్, డప్పు కళాకారుల నాయకులు తల్లు శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి గుది విజయకుమార్, అవాజ్‌నాయకులు చాన్‌బాషా, బాబు, జనసేన అల్తాఫ్, హరిరెడ్డి, సిపిఐ నాయకులు కామేశ్వరరావు, ఎస్దానీ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శాంతి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాశక్తి-మర్రిపాడు** : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూతనంగా డాక్టర్ శాంతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే ఆరోగ్య కేంద్రానికి రావాలని, రక్త పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. వాతావరణంలో మార్పులు కారణంగా జలుబు, జ్వరాలు వచ్చే సీజన్ కనుక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



## బిసిలు సత్తా చాటాలి..

**ప్రజాశక్తి-ఉదయగిరి** : వైసిపి పరిపాలనలో ఎక్కువగా నష్టపోయింది బిసిలేనని 17న జరిగే బిసిల అఖిలపక్ష సమావేశంతో జగన్‌రెడ్డికి బిసిలసత్తా చూపించాలని మాజీ జెడ్పి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చెంచలబాబు నివాసంలో మండల అధ్యక్షులు కన్వీనర్ చింతంబోయిన బయన్న, నియోజకవర్గ బిసి అధ్యక్షులు మతకాల శ్రీను ఆధ్వర్యంలో బిసిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వతేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు మహేశ్వరి – పరమేశ్వరి కళ్యాణ మండపం, మినీబైపాస్ రోడ్, నెల్లూరులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కె.పోలిశెట్టి, రాష్ట్ర ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ పి.లక్ష్మణరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నం దయాకర్ గౌడ్, నియోజకవర్గం బిసి నేతలు సమావేశంలో పాల్గొంటారని ఐకమత్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి బిసిల సత్తా ఏమిటో చూపాలని ప్రతిఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## 'జగనన్నకు చెబుదాం' వాయిదా

**ప్రజాశక్తి-ఉదయగిరి** : కలెక్టర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 15వ తేదీ బుధవారం జరగాల్సిన 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమం 22వ తేదీకి వాయిదా పడినట్లు ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. కులగణ నకు సంబంధించి అధికారులకు, స్టేట్ హోల్డర్స్‌కు శిక్షణ కార్యక్రమం ఉన్నందున అల్పపీడనం కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారన్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు దానిని గమనించి ఆ రోజు అర్జీలతో ఉదయగిరి రావాలని అమె కోరారు. 17న దుత్తలూరులో జరగాల్సిన జగనన్నకు చెబుదాం 24వ తేదీన, 22న ఉలవపాడులో జరగాల్సిన జగనన్నకు చెబుదాం 27వ తేదీన జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి ఆయా తేదీలలో అర్జీలతో వచ్చి తమతమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

## హామీలు నెరవేర్చిన సిఎం

**ప్రజాశక్తి-కోవూరు** : పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని ప్రభుత్వంలోకి రాగానే వాటన్నింటికీ విముక్తి కలిగించేలా మేనిఫెస్టో ఏర్పాటు చేసి 99 శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని నేతలు అన్నారు. కోవూరులోని మైథిలీ సెంటర్లో ఏర్పాటు చేసిన వైసీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, నలబోలు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలతో హత్య



**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు సర్కిల్ పరిధిలో సుపారీతో హత్య చేసిన సంఘటన చోటు చేసుకుందని ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ అనవసముద్రంపేట మండలం తాతిరెడ్డిపల్లి వల్లెపు రవీంద్ర (38) గ్రామంలో నివాసముంటూ ఆత్మకూరులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. నవంబర్ 3వ తేదీ నుండి కనిపించక పోవడంతో తన భార్య ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సిఐ వేణు ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్న క్రమంలో 7వ తేదీ బండారుపల్లి మామిడి తోటలో రవీంద్ర మృతదేహాన్ని, గుర్తించినట్లు వివరించారు. దర్యాప్తు చేయగా దేవళ్ల అనిల్ ఈ హత్య చేయించినట్లు తెలిపారు. మహిళలపై చెడుగా ప్రచారం చేసిన విషయంలో అనిల్‌ను రవీంద్ర గతంలో మందలించిన వివాదం ఉందన్నారు. రవీంద్ర వద్ద అనిల్ రూ.5వేల అప్పు తీసుకొని ఇవ్వకుండా ఉన్న వివాదం కూడా ఉందన్నారు. ఈ రెండు వివాదాలు నేపథ్యంలో రవీంద్రను అంతమొందించాలని అనిల్ పథకం వేసినట్లు వివరించారు. అనిల్ మిత్రులైన చల్లా పవన్ కళ్యాణ్ రెడ్డి, (ఆత్మకూరు) షేక్.సనావుల్లా, షేక్.తోగరూల్లాతో కలిసి పథకం పన్నినట్లు తెలిపారు. రవీంద్రను హతమారిస్తే రూ.2లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ అయినా రవీంద్రను వ్యవసాయ మోటారు కాలిపోయింది. దానిని తరలించాలంటూ నిందితులు ఆటో మాట్లాడుకొని వెళ్లినట్లు వివరించారు. బండారుపల్లి మామిడి తోటకు వెళ్లి తాడుతో రవీంద్ర గొంతుకు బిగించి చంపినట్లు వివరించారు. నిందితులను మంగళవారం ఆత్మకూరు చెరువు ప్రాంతంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. డిఎస్‌పితోపాటు సిఐ వేణు, ఎస్ఐలు ముత్యాలరావు, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## మోసగాళ్లు అరెస్ట్



**ప్రజాశక్తి-కోవూరు** : కోవూరులో ఈ మధ్యకాలంలో ఇద్దరు యువకులు మోటర్ బైక్ పై తిరుగుతూ పలు పెట్రోల్ బంకుల వద్ద చిన్న చిన్న దుకాణాల వద్ద మోసాలకు పాల్పడుతూ ఉన్న వారిని మంగళవారం అరెస్ట్ చేశామని కోవూరు సిఐ దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు. కోవూరు సిఐ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీటెక్ చదివిన ఇతర యువకులు గూగుల్ నుంచి ఒక ఫేక్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా దుకాణాలు, పెట్రోల్ బంకులు వద్ద ఫోన్ పే పేటీఎం గూగుల్ పే చేయడం ఆ డబ్బులు వారి జమ చేయకుండా పోవడం జరుగుతుంది. మధ్యకాలంలో దాదాపు 50 వేల రూపాయల వరకు మోసాలు పాల్పడినట్లు తెలిసింది. అందులో భాగంగానే సోమవారం సాయంత్రం కోవూరులోని ఆర్కే పెట్రోల్ బంక్ వద్ద 1300 రూపాయలకు పెట్రోల్ నింపుకొని ఫోన్ పే చేశామని స్క్రీన్షాట్‌లో సక్సెస్‌ఫుల్ అని చూపించడం జరిగిందన్నారు. అక్కడ ఉన్న సిబ్బంది అకౌంట్లో చెక్ చేయగా ఆ నగదు జమ కాలేదని తెలియడంతో సీసీ కెమెరా పరిశీలన చేసిన అనంతరం కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మంగళవారం నెల్లూరులోని హరినాథపురం సెంటర్లో వారిని అదుపులో తీసుకొని విచారించడం జరిగిందన్నారు. ఈ విచారణలో వాళ్ళు పాల్పడిన నేరాలు అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. జరిగిన విషయాన్ని ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి, రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి దష్టికి తీసుకువెళ్లగా వారిని మరింత లోతుగా విచారించి వారు ఎప్పటినుంచి ఈ మోసాలకు పాల్పడుతున్నారు అనే వివరాలు ఆరా తీశామన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రంగనాథ్ గౌడ్, సిబ్బందికి ఎస్పీ రివార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రషీద్, సిబ్బంది మధు, సునీల్ ఉన్నారు.

## బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడితే చర్యలు

**ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్** : కొంతమంది బ్లాక్ మెయిలింగ్‌కు తయారై గవర్నమెంట్ అధికారులను, ఆదర్శను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బును వసూలు చేసుకుంటున్నట్లు తమకు సమాచారం వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని డిఎస్‌పి కోటారెడ్డి తెలిపారు. ఏదైనా ఇబ్బందులుంటే స్థానిక ఎస్ఐను, సిఐను గానీ, కలవచ్చన్నారు.

# మున్సిపల్ కార్మికుల నిరసన ర్యాలీ





నిరసన చేపడుతున్న మున్సిపల్ కార్మికులు

**ప్రజాశక్తి-కావలి రూరల్**

పట్టణంలో పనిచేసే మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నుండి ప్రదర్శనగా బయల్దేరి మున్సిపల్ కార్యాలయం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయంలోని సివన్ రాజశేఖర్‌కు అర్జీని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవాధ్యక్షుడు పసుపు లేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సందర్భాలలో అధికారులను కోరినప్పటికీ పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఇప్పటికే ముగ్గురు కమిషనర్లు మారిపోయి కొత్త కమిషనర్ వచ్చాడని, కమిషనర్ వచ్చినప్పుడల్లా సమస్యలను ఆయన వద్దకి తీసుకో పోయినప్పటికీ తాను కొత్తగా వచ్చానని, కొంతకాలం తర్వాత పరిష్కరిస్తానని హామీలు ఇచ్చిన కమిషనర్లు కార్మికుల సమస్యలు పరిష్కరించకుండానే మారిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు పనిముట్లు సక్రమంగా లేక పుష్‌కార్డులు దెబ్బతిని చెత్త డబ్బాలు పగిలిపోయి చెత్త వేసుకోలేని పరిస్థితిలో బండ్లు నెట్టలేని పరిస్థితిలో కార్మికులు ఉన్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నప్పటికీ మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. అంతేకాకుండా కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫారం, కొబ్బరి నూనె, సబ్బులు రెండు సంవత్సరాలుగా ఇవ్వలేదని కార్మికులతో మంత్రులు, ఎంఎల్ఎలు పర్యటనలు ఉన్నప్పుడు ఎక్కువ సమయం పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు వస్తువులు సమస్యలు పరిష్కరించడం మున్సిపల్ కమిషనర్లకు గుర్తుకు రావడం లేదని, ఇదిచాలా అన్యాయమన్నారు. అంతేకాకుండా డైలీ కార్మికులకు నాలుగు నెలలు పూర్తయి ఐదో నెల సగం గడిచినప్పటికీ జీతాలు ఇవ్వలేదన్నారు. అడుగుతున్నప్పటికీ ఇదిగో.. అదుగో.. అని దాటవేత ధోరణిలో అధికారులు ఉన్నారని ఇది అధికారులకు ఏమి న్యాయమని ప్రశ్నించారు. నాలుగు నెలల జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు పలుఇబ్బందులు పడుతున్నాయన్నారు. అధికారులకు ఇవన్నీ గుర్తు రావడంలేదని ఇదేమి న్యాయమని, సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు ఉంటాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రస్తుత కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డెయిలీ కార్మికుల నాలుగు నెలలు జీతాలను వెంటనే ఇవ్వాలని, కార్మికులకు ఇవ్వాల్సిన వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే దశల వారీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు బి.కృష్ణయ్య, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తురక శీనయ్య, బిరదల మహేష్, నాయకులు ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, కె బాబు, శివ కోటయ్య, శెట్టిపల్లి మాలకొండయ్య, మహిళా నాయకులు పల్లె పాటి అనిత, పి చిన్నమ్మ, నారాయణమ్మ, వెంకమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## డి.ఆర్. సామాజిక దృక్పథం ఆదర్శం

– సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు మృణాళిని



**ప్రజాశక్తి-కావలి** : విద్యా రంగంతో పాటు సామాజిక సేవకు డాక్టర్ దొడ్ల రామచంద్రా రెడ్డి చూపిన బాట ఆదర్శనీయం అని కాలిఫోర్నియా లోని సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధిపతి డాక్టర్ మృణాళిని పేర్కొన్నారు. విశ్వోదయ సంస్థాపక దినోత్సవ వేడుక సందర్భంగా నవ వికాస్‌లోని డి.ఆర్. సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అభాగ్యులైన వృద్ధులకు నెలవారీ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మృణాళిని మాట్లాడుతూ డి.ఆర్. సమాజానికి అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. విద్యతో ఎలాంటి విజయాలైనా సాధ్యం అని, ఆయన ఆచరణలో చూపారని కొనియాడారు. ఇదే తరుణంలో విద్యతో సమాజంను ఉన్నత స్థాయికి తీసుకుపోయే క్రమంలో ఆయన ఇతర సామాజిక అంశాలపై కూడా దృష్టి సారించారన్నారు. ఇది అందరికీ సాధ్యమయ్యే పని కాదని ప్రశంసించారు. తండ్రి బాటలో ఆయన కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డి విద్యా రంగానికే కాక, సామాజిక సేవలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తులో డాక్టర్ డి.ఆర్. ఆశయాలు మేరకు విశ్వోదయ మరిన్ని విజయాలు సాధించాలని మృణాళిని కోరారు. సేవాసమితి కార్యదర్శి కూనం తాతిరెడ్డి నేతృత్వంలో దొడ్ల రామచంద్రా రెడ్డికి ఘనంగా నివాళిఅర్పించారు. కార్యక్రమంలో వినయ్‌కుమార్ రెడ్డి, అమర్ జ్యోతి, రామకృష్ణ, సతీష్, సింగ్, జర్నలిస్ట్ సిద్దిజయ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## అన్నదాత కళ్లల్లో ఆనందం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ఎన్నడూ లేని విధంగా సోమశిల జలాశయం ద్వారా రెండవ పంట పండించిన ప్రతీరైతు కళ్లల్లో ఆనందం వ్యక్తం అవుతుందని, ఆశా జనకంగా దిగుబడులతో పాటు అధిక ధరలు లభించడంతో అన్నదాతలతో పాటు పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సాగునీటి సలహామండలి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం జలాశయంలో 29.5 టిఎంసిల నీరు నిల్వ ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు ఆత్మకూరుకు తాగునీటి అవసరాలతో పాటు మరో రెండు టిఎంసిలు నీరు అవసరమని ప్రతిపాదించామన్నారు. ప్రస్తుత సోమశిల జలాశయ నీటి నిల్వ దృష్ట్యా సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఆత్మకూరుకే అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారని తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సోమశిలకు వరద జలాలు కరువయ్యాయన్నారు. ఇటు సోమశిల పైతట్టు ప్రాంతాలైన రాయలసీమతో పాటు కృష్ణానదికి కూడా వరద జలాలు రాక పోవడంతో సోమశిలకు నీటి లభ్యత కొరవడిందన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో డిసెంబర్ 2వ వారంలో మరోసారి సమావేశమై రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా సాగునీటి విడుదలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా రైతులకు సాగునీరు విడుదల విషయంలో అప్రమత్తం చేసేలా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపామన్నారు. ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.



## విఎస్ఆర్‌కు విపిఆర్ స్వాగతం

**ప్రజాశక్తి-నెల్లూరు**

పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం నెల్లూరుకు వచ్చిన వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు, రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ్య సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ మేరకు నెల్లూరులోని గొలగ మూడి రోడ్డులో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. ఆయనతో పాటు చంద్రగిరి ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం వివిధ అంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి కేడెట్లకు శిక్షణ

**ప్రజాశక్తి-సంగం** : సంగం జెడ్‌పి హైస్కూల్‌లో ఎన్‌సిసి 10వ ఆంధ్రా నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం కేడెట్లకు ఎన్‌సిసి ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 10వ ఆంధ్రా నావెల్ యూనిట్ పర్సనల్ ఇన్‌స్ట్రక్టర్స్ సుధాకర్ రావు, ఈశ్వరరావు పాల్గొని ఎన్‌సిసి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

# డాక్టర్ డి.ఆర్. పుస్తకావిష్కరణ

**ప్రజాశక్తి-కావలి**



పుస్తకావిష్కరణలో ప్రముఖులు

విశ్వోదయ వ్యవస్థాపక దినోత్సవం రోజున మంగళవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన సిలికానాంధ్ర యూనివర్సిటీ, కాలిఫోర్నియా తెలుగు విభాగపు అధిపతి, డాక్టర్ సి.మృణాళిని, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, చాకలకొండ శారద రచించిన విశ్వోదయ రూపశిల్పి డాక్టర్ దొడ్ల.రామచంద్రారెడ్డి పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కావలి జవహర్ భారతి కళాశాల ప్రాంగణంలోని ఎం.ఎం. హాల్లో విశ్వోదయ రెక్టార్ దొడ్ల.వినయ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తక రచయిత, పుస్తక రచన విషయంలో తనతో రెండేళ్లుగా సంప్రదింపులు జరిపిన విధానం, తనకు మాత్రమే కన్న తండ్రి అయిన "డి.ఆర్" ఎందరికో 'గాడ్ ఫాదర్' అవడం వెనుక ఆయనదీక్ష, విశ్వోదయ అభివృద్ధిలో ఆయన కృషి, మొదలైన విషయాలను తెలియజేశారు. రామ్‌సెంటర్ బాధ్యులు, కె.తాతిరెడ్డి, డి.మనోహర్‌రెడ్డి, జె.బి.కళాశాల చరిత్ర విభాగపు అధిపతి డాక్టర్ జె.కృష్ణప్రసాద్ బాబు పాల్గొనగా డాక్టర్ మృణాళిని పుస్తకావిష్కరణ జరిపారు. ముందుగా పుస్తక రతయిత్రి సి.శారద మాట్లాడుతూ తన గురువు బహుళగ్రంథ రచయిత్రి వకుళాభరణం. లలిత చివరి కోరికను ఈ పుస్తక రచన చేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, పుస్తకాన్ని అందుకే ఆమెకు అంకితమిచ్చినట్లు తెలిపారు. "విశ్వోదయ అంటే డి.ఆర్. అని డి.ఆర్. అంటే విశ్వోదయ" అని తెలియజేశారు. తన మిత్రురాలు మృణాళిని పుస్తకావిష్కరణ చేయడం, ఆనందదాయకమన్నారు. ఈ అవకాశమిచ్చిన రెక్టార్‌కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ జె.కృష్ణప్రసాద్ పుస్తక పరిచయం చేస్తూ, డి.ఆర్. ఆశయాల ఫలం విశ్వోదయ స్థాపనకు యువకుడిగా ఆయన పడిన తపన, విశ్వోదయతో ఆయన జీవితం పెనవేసుకున్న విధానాన్ని, దినదినాభివృద్ధి చెందిన విశ్వోదయ కోసం డి.ఆర్. చేసిన కృషితోపాటు, గురుశిష్య సంబంధాలను పుస్తకంలో కళ్లకు కట్టినట్లు చెప్పారు. పుస్తకావిష్కర్త మృణాళిని మాట్లాడుతూ శారద డి.ఆర్. జీవితకథ ఇంతవరకూ రాకపోవడం ఆశ్చర్యకరమనుకుంటున్న తరుణంలో శారద ఈ పుస్తకం తీసుకురావడం ఆనందదాయకమన్నారు. ఎందరో ఆత్మకథలను రాసుకున్న, డి.ఆర్. తన ఆత్మకథ రాసుకోలేదని, కనీసం ఈ పుస్తకం ద్వారా ఆయన ఆదర్శపూర్వక జీవితాన్ని, విశ్వోదయ స్థాపన వెనుక నడచిన చరిత్ర అందరికీ తెలిసే అవకాశం కలిగిందన్నారు. ఈ పుస్తక రచన చేసిన శారదను అభినందిస్తూ, ఆవిష్కరణ అవకాశం పూర్వ విద్యార్థినైన తనకు కలిగినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. జె.బి. ఫ్యాకల్టీ, జ్యోతిశ్రీ వందన సమర్పణ చేశారు. ఈ పుస్తకాలను రచయిత్రి భర్త బి.ఎస్.ఎన్.ఎల్. రిటైర్డ్, డి.ఇ., రావి.కోటిరెడ్డి, "బామా" వ్యవస్థాపకులు లేబాకుల సుధాకర్ రెడ్డి సభికులకు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న జెసిఎస్ కన్వీనర్ ఆదిశేషయ్య

## కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

రాష్ట్రంలోని కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 15, 16, 18వ వార్డుల పరిధిలోని ఆర్‌డిఒ కార్యాలయం సచివాలయంలో ఎందుకు మళ్లీ జగనే సిఎం కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలలో ప్రతి సచివాలయం పరిధిలోని డిబిటి, నాన్ డిబిటి, పథకాల ద్వారా ప్రజలకు అందించిన నగదు వివరాలు తెలిపే బోర్డులను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డు, సర్టిఫికెట్ల కోసం గ్రామాల నుండి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేవారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారాథ్యంలో గ్రామంలోనూ సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలు ఇబ్బంది కలగకుండా గ్రామ సచివాలయంలోనే సర్టిఫికెట్లు అందిస్తున్నారని తెలిపారు. ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సర్దార్, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు సిహెచ్.కామాక్షయ్య నాయుడు, కె.రమాదేవి, గందళ్ల వేణు, పడమేకల పెంచలయ్య, ముజ్జు, సయ్యద్ జమీర్, చిన్నపరెడ్డి, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# 'జగనన్నే మళ్లీ ఎందుకు కావాలి'



సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారంభిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-వరికుంటపాడు**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన తరనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయనబాటలోనే పయనిస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ముందుకు సాగుతున్నారని ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షేక్.అలీఅహ్మద్ అన్నారు. మండల పరిధిలోని వేంపాడు సచివాలయ పరిధిలో మంగళవారం వై ఎపి నీడ్ జగన్ కార్యక్రమాన్ని ఎంపిపి గవదగట్ల వెంకట లక్ష్మమ్మ, మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆలీఅహ్మద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతేడాది రైతుల ఖాతాలలో రూ.13500 వేస్తూ రైతులకు చేదోడు వాదోడుగా నిలిచారన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రానున్న 2024 ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని, ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కనుక ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జిలానిభాషా, సర్పంచి తాతపూడి విజయమ్మ, నాయకులు గవదగట్ల మల్లికార్జున, చెనికల ఆవులయ్య, రాయవరపు మధుసూదన్ రావు, దారపనేని చెన్నా రాయుడు, మేడసాని చెన్నకేశవులు, తాతపూడి అబుసలాం, నూతలపాటి మహేంద్ర, తాతపూడి మోహన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండలంలోని చుంచులూరు సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో డిస్‌ప్లేలో జగనన్న చేసిన కార్యక్రమాలను, పథకాల రూపంలో లబ్ధిదారులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిన నగదు వివరాలను ఎంపిడిఒ పరిమి నాగమణి చూపించి వివరించారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్, సర్పంచ్ నాంచారయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, రవికుమార్, కొండయ్య, శివ, కార్యదర్శి నరసింహులు, సచివాలయ సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెర్లోఎడవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ సిఎంగా ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, ఎఒ శ్రీనివాసులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు షేక్ సావుద్దీన్, సిహెచ్ రమణయ్య, ఇన్‌ఛార్జి హెచ్ఎం పి.వేణుగోపాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలు అంటే ఎంతో ఇష్టమని ఆయన పుట్టినరోజును ప్రతేడాది నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు సుభద్రత, కే సుజాత శ్యామల, షేక్ మౌలాలి, సుజాత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

**'నలంద'లో బాలల దినోత్సవం**

**ప్రజాశక్తి-కావలి** : బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి వెంగళ రావు నగర్‌లో ఉన్న నలంద ఈ టెక్నో హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. నలంద విద్యాసంస్థల అధినేత ఎమ్‌డి మజహర్, డైరెక్టర్స్ ఎమ్‌డి వసీమ్, పహీమ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఫరీదాబేగం పర్యవేక్షణలో చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలి** : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని జనసేన నాయకులు తెలిపారు. మంగళవారం కావలి జనసేన నాయకులు కెఎస్ఎస్ సభ్యులు కలిసి వాయునందన ప్రెస్ వీధిలోని అంగన్‌వాడీ సెంటర్లో చాచా నెహ్రూకు నివాళులర్పించారు. అనంతరం బాల, బాలికలకు చాక్లెట్, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, కెఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సాదు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, ఉపాధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రామ్ శెట్టి కిషోర్, కెఎస్ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి వెంగళశెట్టి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని** ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, విద్యా వనరుల కార్యాలయంలో, ఎపిగురుకుల పాఠశాల గండిపాలెం, సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎంఇఒలు షేక్.మస్తాన్‌వలీ, తోట శ్రీనివాసులు మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టం అని, నెహ్రూ చిన్న పిల్లలతో ఆడుకునేటప్పుడు అతనిని పిల్లలు చాచా నెహ్రూ అని పిలిచేవారని కొనియాడారు. అనంతరం గురుకులంలో విద్యార్థులకు ఎంఇఒ తోట శ్రీనివాసులు బహుమతుల ను అందజేశారు. అలాగే సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులచే నృత్య పోటీలు క్రీడలు నిర్వహించి హెచ్ఎం సుదర్శన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ గండిపాలెం ప్రిన్సిపాల్ పుష్పరాజ్, కార్యాలయ సిబ్బంది, క్లస్టర్ మొబైల్ రిసల్ట్ టీచర్స్, ఐఇఆర్‌టిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






శేషు ఇంగ్లీషు మీడియం స్కూల్లో బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-నెల్లూరు** : బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు కోలాహలంగా జరిగాయి. నెహ్రూ వేషధారణలో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శేషు మాట్లాడుతూ పిల్లలు దేవుడితో సమానమని, పిల్లలందరూ నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిత్రలేఖనం, వ్యాసరచన, ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : పుస్తకాలు చదవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని లైబ్రరీ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ముందుగా సరస్వతి దేవి, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు గ్రంథాలయాల వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రంథాలయంలో ప్రతి ఒక్కరూ సభ్యులుగా రావాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ భవనధాత కె.వి.శేషారెడ్డి, మేధా స్కూల్ కరస్పాండెంట్ టిసిసుబ్బయ్య, విశ్రాంతి బాండా గారి గోవింద్ రెడ్డి, వి నారాయణ రావు, గంగాధర్, ఎమ్‌డి వాహిజ్, లైబ్రేరియన్ రికార్డ్ అసిస్టెంట్ తనూజ, నేతాజీ బిడిసిల్ నిర్వాహకులు ప్రసాద్ రావు పాల్గొన్నారు.



**ప్రజాశక్తి-కోవూరు** : గ్రంథాలయంలో పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకుంటే మేదస్సు మరింత పదును పడుతుందని ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. త్వరలో ఈ లైబ్రరీకి సం బంధించి 40 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండలంలోని పాఠశాల ల్లో మంగళవారం ఉపాధ్యాయులు ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగులకు 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలన్నారు. జిల్లా అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల బాధ్యులు సంధాని, పెంచలయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, విజయ్ కుమార్, కరీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా సహకార బ్యాంకు నిలవాలి

**ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్**

రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (ఎన్‌డిసిసిబి) సేవలను విస్తరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 70వ అఖిలభారత సహకార వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి, సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సహకార రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం ఉందన్నారు. వారం రోజులపాటు నిర్వహించే సహకార వారోత్సవాల్లో సహకార బ్యాంకుల సేవలను విస్తతంగా ప్రచారం చేయాలని, బ్యాంకు అందిస్తున్న సేవలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సహకార బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన నేత కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే, 195 కోట్లతో షేర్ క్యాపిటల్ కేటాయించి సహకార రంగానికి చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి చొరవతో నష్టాల బాటలో ఉన్న కర్నూలు, కడప సహకార బ్యాంకులు లాభాలబాట పట్టాయని చెప్పారు. సహకార బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తూ రైతుకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. అనంతరం ఇంటింటికి సహకార కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణ, సీఈఓ సరిత, జిల్లా సహకార శాఖ అధికారి సుధా భారతి, నాబార్డ్ జిఎం రవి సింగ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, ముక్కాల ద్వారకానాథ్, పాలకమండలి సభ్యులు, అధికారులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడూరు బీచ్‌లో ఎగసి పడుతున్న అలలు..

### -భయాందోళనల్లో తీర ప్రాంతాల ప్రజలు..

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. అంతేకాకుండా ఈ నెల 16వ తేదీ నాటికి వాయుగుండంగా బలపడనుందన్న వాతా వరణ శాఖ హెచ్చరికతో మండలంలోని సముద్ర తీర ప్రాంతాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మరోవైపు అల్పపీడన ప్రభావంతో కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు న్నాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. అల్పపీడన ప్రభావం వల్ల సముద్రంలో ఉవ్వెత్తున అలలు ఎగసి పడుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా విపరీతమైన ఈదురు గాలులతో కెరటాలు ముందుకు దూసుకువస్తున్నాయి. సముద్ర తీరంలో హోరుగాలి శబ్దంతో కూడిన అలలు విజృంభిస్తున్నాయి. సముద్రం కనుచు మేర ఉందని మత్స్యకారులు చెబుతున్నారు. విపరీతంగా ఆటు పోట్లు వస్తున్నాయి. ఏదేమైనా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కోడూరు సముద్ర తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి.



## పేడూరులో "వై ఏపీ నీడ్స్ జగన్"..!

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**: మండలంలోని పేడూరులో సోమవారం "వైఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం జరిగింది. ఎంపీడీఓ ప్రత్యూష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు, పిసిసిఎస్ చైర్ పర్సన్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, అందుకే రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని తెలిపారు. "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. మండలంలో ప్రతిరోజూ ఒక సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి ఏం మేలు జరిగిందన్నది ప్రతి ఒక్కరికీ తెలియజేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

**ప్రజాశక్తి-కొండాపురం**:మండల కేంద్రమైన కొండాపురం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశంలో మంగళవారం ఎంపిపి బొడ్డు అనురాధ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజాసమస్యలు ప్రస్తావించిన దాఖలాలే లేవు. అన్ని శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసులు సచివాలయం త్వరలో పూర్తిచేసి ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెలుగొండ సర్పంచ్ కుమారుడు రమేష్ సర్వసభ్య సమావేశంలో లేచి వెలుగండ్ల పంచాయతీ కార్యాలయానికి టిడిపి వాళ్ల కంపవేసరని అనడంతో అక్కడే ఉన్న గూడూరు సర్పంచ్ బద్దిపూడి మాచర్ల వెంటనే ప్రతిఘటించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాశక్తి-విడవలూరు**:గ్రంథాలయ వారోత్సవాలు విద్యార్థులతో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మొదటగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి నిరూప స్థానిక సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ సిబ్బంది పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ వాణి, అక్షరా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను లైబ్రేరియన్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను గురించి స్మరించుకోవడం, 17న కవిసమ్మేళనం సెమినార్, 18న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 19వ తేదీ మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం ఏర్పాటు చేసి గ్రామపెద్దలు, మండల అధికారులను ఆహ్వానించి విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు.

## ప్రజల వద్దకే పాలన

**ప్రజాశక్తి-విడవలూరు**: గ్రామ వలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందిస్తున్న : శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉండేలా ప్రజలు మళ్లీ తిరిగి కోరుకుంటున్నారని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి సంక్షేమ పథకాల ఫ్లకార్డులను ఆవిష్కరించారు. అన్నారెడ్డిపాలెం పంచాయతీకి సుమారు రూ.27కోట్లను ప్రభుత్వం పలు పథకాలుకు ఇచ్చిందని మండలం సచివాలయం కన్వీనర్ నవీన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, ఇఒపిఆర్‌డి మాధవరావు, సర్పంచ్ బండ్ల కవిత, దశరథరామిరెడ్డి, సెక్రటరీ, సుజిత, విఆర్‌ఒ గౌతమి, వైసిపి మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, విడవలూరు సర్పంచ్ ప్రవీణ్, వైసిపి నాయకులు అయ్యప్ప, గృహ సారథులు, వలంటీర్స్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 2024లోనూ వైసిపిదే అధికారం

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**:ఇచ్చిన ప్రతిఒక్క హామీని అమలు చేసి రాష్ట్ర ప్రజల హృదయాలను గెలుచుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేదప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తహశీల్దారు కేంద్రంలో కొత్తూరు వైసిపి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, మండల వైసిపి అధ్యక్షులు మావులురు శ్రీనివాసులరెడ్డి విచ్చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరకాలంలో రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, బివి రమణయ్య, లేబూరు వెంకురెడ్డి, భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వామ్మో వంట సరుకులా..!

-బెంబేలెత్తుతున్న ప్రజలు
-తూకాల్లోనూ వ్యాపారుల చేతివాటం
-కనిపించని సేల్స్ అధికారులు

**ప్రజాశక్తి నెల్లూరు సిటీ**

రోజు రోజుకు వంట సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.దీంతో కుటుంబ యజమాని సరుకులంటేనే బెంబేలెత్తి పరిస్థితి... దానికి తోడు వ్యాపారులు తూకాల్లో చేతివాటం చూపిస్తుంటే అయితే మాకేంటయ్యా అన్నట్లుగా సేల్స్ అధికారులు పట్టించుకోకపోవడంతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు అదిరిపడే పరిస్థితి నెలకొంది. నెల్లూరు పట్టణం, పట్టణ పరిధిలో వ్యాపారులు కోకొల్లుగా



ఉన్నారు. వీరిలో ఎక్కువ భాగం చేతివాటం చూపిస్తూ తూకాలలో మోసాలకు పాల్పడుతున్నారు. మార్కెట్లో కొన్న సరుకులు ఇంటి వద్ద తూకం వేస్తే బెంబేలెత్తిస్తున్న ధరలకు తోడు కనీసం కిలోకు 100 గ్రాములు పైగానే తక్కువ కనిపిస్తున్నాయి. సాధారణ మనిషి తన ఇంటి అవసరాలకు కనీసమైన రూ.400 నుంచి రూ.500 వరకు ఖర్చు చేయాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు లేక రైతులు కంటతడి పెడుతుంటే పెరిగిన ధరలు మరింత కారణమవుతున్నాయి. మొన్నటిదాకా రూ.80,90 నున్న కందిపప్పు ఏకంగా రెండింతలు పెరిగి రూ.180 దాటింది. మినప పప్పు వంద రూపాయలు ఉండగా ప్రస్తుతం రూ.130 నుంచి 150 రూపాయలకు చేరుకుంది. వంటనూనె వందలోపు ఉండగా ఒట్టిమిరప 270 దాకా ఉండడం కుటుంబాలకు భారమవుతుంది. ఇదే కాకుండా కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. నిత్యం వాడుకునే ఎర్రగడ్డలో కూడా కిలో రూ.70 నుంచి 80 రూపాయలు పలుకుతున్నాయి. బాగా పెరిగి తగ్గిందనుకున్న టమోటా 30 రూపాయలు దాకా ఉండటంతో సరుకులు అంటేనే దడ పుడుతుంది.

**మార్కెట్ ధరలు చెప్పే నాధుడెక్కడ..**

రోజురోజుకు ధరలు వ్యాపారస్తులు పెంచుతున్నారో మార్కెట్ ధరలు అలా ఉన్నాయో తెలియక ఆకాశాన్నంటుతున్న నిత్యవసరాల సరుకులు కొనలేక ఆవేదన పడుతున్న వినియోగదారునికి ధరలు నిర్ణయించే నాధుడు ఎక్కడ అంటూ గోగ్గోలు పెడుతున్నాడు. దానికి తోడు నిత్యావసర సరుకుల ధరలను పరిశీలించాల్సిన సేల్స్ టాక్స్ అధికారులు పత్తా లేకపోవడంతో పాటు తూకాలలో జరుగుతున్న మోసాలను పట్టించుకునే నాధుడే లేడని వినియోగదారులు ఆరోపణ వ్యక్తం చేస్తూ ఆవేదన వెళ్లబుచ్చుతున్నారు.

# బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

**పసుపు మయంగా నారాయణరెడ్డిపేట**

**ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్**

నెల్లూరులోని ఒకటో డివిజన్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమాన్ని మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు, రాచమల్లు శ్రీనివాస్ రెడ్డిలు నిర్వహించారు. కార్యక్రమానికి వేలాది మంది నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలిరాగా వారితో గొప్పర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అధికారం లేకున్నా నా వెంట నడిచే నాయకులను కార్యకర్తలను అధికార పార్టీ వారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడతారని తెలిసి కూడా అవి ఏమీ లెక్కచేయకుండా మీరు నా వెంట నడుస్తూ



ర్యాలీ నిర్వహిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

మీరు నాపై చూపిస్తున్న అభిమానానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. మీ అందరి ఆశీస్సులు చంద్రబాబు నాయుడుపై స్థానిక ఎమ్మెల్యేగా నాపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. మీలాంటి సామాన్య కుటుంబీకుడు ఎమ్మెల్యే అయితే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాగా ఉండాలని ప్రతి ఒక్క కార్యకర్త గర్వంగా చెప్పుకునే విధంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటే ఈ రాష్ట్రం అభివద్ధి, సంక్షేమం రెండు జరుగుతాయని 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జె.రమణయ్య, టిడిపి నాయకులు



సభకు హాజరైన ప్రజలు

కుడుముల చిరంజీవి, జావీద్, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, జాన గిరిబాబు, ఓటూరు సురేంద్ర యాదవ్, షేక్ కరిముల్లా, రాచూరు జానకిరామయ్య, ప్రసాద్, యనమల శేషు, దొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

బాల్యం..భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమని విద్యాశాఖ అధికారి-3 డి. జయ రామానాయుడు పేర్కొన్నారు. మండలం లోని పాఠశాలంలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు జరిగాయి. సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన బాలల దినోత్సవం వేడుకలకు ఎంఇఒ జయరామా నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అభం శుభం తెలియని పసి మనసులు పూతో టలో అప్పుడే పరిమళించిన పువ్వులని అభివర్ణించారు. అందుకు సూచకంగా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో బాలల దినోత్సవాలను అత్యంత ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. చిల్డ్రన్స్ డే ను పురస్కరించు కొని విద్యార్థులు అద్భుతంగా ఉపన్యసించారు. ప్రద ర్శించిన నత్యాలు, సాంస్కతి కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకొన్నాయి. పిల్లలు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు ఎం. మురళి, కె.వసంత లక్ష్మి, కె .హెప్సీ విద్యు ల్లత, బి. కష్ణవేణి, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పజాశక్తి-ఎఎస్‌పేట** : మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.దొరసామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట** : విద్యార్థులు మంచిమార్గంలో నడిచి పుట్టిన గ్రామానికి తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని జనసేన కోవూరు నియోజకవర్గ కేర్‌టేకర్ గుడి హరికుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగపట్నం




ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి దాతలు జనసేన కోవూరు నియోజకవర్గ కేర్‌టేకర్ గుడి హరికుమార్ రెడ్డి, గుండాల కృష్ణారెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ప్రజాశక్తి బాలల ప్రత్యేక సంచికలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కంసాని గోపిరెడ్డి, గుండాల మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-విడవలూరు** : వావిళ్ల గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్‌లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా మంగళ వారం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు.. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-అల్లూరు** : మండల పరిధిలోని అల్లూరులో ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఆట మధు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బిట్రగుంట** : కొండ బిట్రగుంట గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంఇఒలు పి.ఎల్.నరసింహారావు, ఎం.జయమ్మలు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రసాదరావు, సహోపాధ్యాయిని డేగా.విజిత, వలంటీర్ శ్రీకాంత్, విద్యార్థుల తల్లి దండ్రులు, వాలంటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. విశ్వనాథరావుపేట ఎస్‌ఆర్‌కె ఇంగ్లీష్ మీడియంలో కరస్పాండెంట్ శ్రీహరిబాబు ఆధ్వర్యంలో అక్కరాజు వారి కండ్రిక గ్రామంలో కరస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు, సోమేశ్వరపురం చంద్ర పబ్లిక్ పాఠశాలలో కరస్పాండెంట్ అరుణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## కౌస్తుభం ఆక్రమణలో రెండు కాలువలు..!

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

మండలం నరుకూరు నుంచి కోడూరు వె ళ్లే ఆర్ అండ్ బి రోడ్డు (స్టేట్ బ్యాంక్ పక్కన) సర్వే నంబర్ 7/1, 7/2, 8, 9/ఎ, 9/బి, 10 ఏలలోని సుమారు 8.50 ఎక రాల్లో కౌస్తుభం ఎస్టేట్స్ డివైన్ సిటీ పేరుతో వెంచర్ నిర్మించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో "టిపిగూడూరులో అక్రమ లే అవుట్లు" అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 7వ తే దీన వార్త ప్రచురణ అయిన వి షయం తెలిసిందే. ఒక్క కాలువ కాదు ఈ వెంచర్ గుండా వెళ్లే ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రెండు (న్యూ బాలాజీరావు) పారుదల కాలువలు ఆక్రమణకు గురైనట్లు రైతులు చెబుతున్నారు. చిన్నచెరుకూరు యాగర్ల నుంచి సర్వే నంబర్ 13తో వచ్చే ఈ పారుదల కాలువ నరుకూరుకు వచ్చేలోగా రెండుగా చీలిపోయింది. వీటిలో ఒకటి నెల్లూరు రూరల్ మండలం (న రుకూరు) ఎస్‌ఎల్వీ వెంచర్ గుండా, మరొకటి నరుకూరు ఇందిరాకాలనీ నుంచి కౌస్తుభం వెంచర్ గుండా వెళుతుంది. ఒ కప్పుడు ఈ రెండు కాలువల గుండా సుమారు వంద ఎకరా లకు సాగు నీరు సరఫరా అ య్యేదన్ని రైతులు తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ రెండు పారుదల కాలువలు ఉపయో గంలేవని రైతులు చెబుతున్నా రు. ఈ ప్రాంతంలోని అధిక శా తం పొలాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు నిర్మించడమే కారణం. ఉపయోగంలో ఉన్నా, లేకపోయినా వీటిని తొలగించాలంటే సంబంధిత నీటి పారుదల శాఖ అనుమతి తప్పనిసరి. అ యితే ఎటువంటి అనుమతు లు తీసుకోకుండా రియల్ ఎస్టే ట్ వ్యాపారులు ఈ రెండు పా రుదల కాలువలను పూడ్చి వేయడం గమనార్హం. అధికార వైసిపి నాయకులు ఇచ్చిన భరోసాతోనే రియల్టర్లు బరితెగించినట్లు వినికిడి. విచారణ కోసం వెళ్లిన ఓ అధికారిపై బెదిరింపులకు పాల్పడిన ఘటన ఈ ప్రచారానికి బలం చేకూర్చుతోంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన విషయంలో అధికారులు అ నుసరిస్తున్న నిర్లక్ష్యంపై విమర్శ లు వినిపిస్తున్నాయి. ఇప్పటికైె నా సంబంధిత శాఖ ఉన్నతధి కారులు జోక్యం చేసుకొని అక్ర మణ చెర నుంచి పారుదల కా లువలను విడిపించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని నరు కూరు పంచాయతీ ప్రజలు సూచిస్తున్నారు.

**కాలువలు ఆక్రమించలేదు :**
**-రియల్టర్ అశోక్ రెడ్డి**

కౌస్తుభం వెంచర్లో పారుదల కా లువలు ఆక్రమణకు గురి కావ డం అనేది సత్యదూరమని రి యల్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. పైగా గ్రామస్తుల అభ్యర్థన మేర కు తామే ఉచితంగా వెంచర్లోని కొంత స్థలాన్ని విడిచి పెట్టామ న్నారు. పారుదల కాలువలు ఆక్రమించి వుంటే ఎటువంటి విచారణకైనా సిద్ధమని అశోక్ రెడ్డి స్పష్టం చేశారు.

## బైక్‌లకు వేలం

**ప్రజాశక్తి-సంగం**:స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ కేసుల్లో పట్టుబడిన 5 బైక్‌లకు ఎస్ఇబి అధికారులు మంగళవారం వేలం నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఈ వేలంలో పాల్గొని బైక్‌లను దక్కించు కున్నారు. ఎస్ఇబి సిఐ సూర్య నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ రవికుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వేలం వేసిన ఐదు వాహనాలలో రెండు వాహనాలు అమ్మినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే సిఎం జగన్‌ను ఆదరిస్తారు..

**ప్రజాశక్తి-బిట్రగుంట** : సిఎం జగన్మోహన్ రెడ్డి పేదవారి కోసం ప్రవేశపెట్టిన పథకాలను చూసి జగనన్ని ప్రజలే ఆదరిస్తారని సర్పంచ్ గండూరి మంజుల పేర్కొన్నారు. మండల ంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్నే ఎందుకు కావలి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పథకాలను చూసి ప్రజలు తిరిగి జగన్మోహన్ రెడ్డిని ఆదరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, గండూరి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, స్థానిక నాయకులు, వలంటీర్లు కిషోర్, పెండ్లి శ్రీను, సందీప్, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-సంగం** : స్థానిక సచివాలయం – 3లో వైసిపి నాయకులు వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా రాళ్లచెలిక ఎస్‌టి కాలనీ సమీపంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథరెడ్డి వైసిపి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పేదవారికి అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

**ప్రజాశక్తి-కొండాపురం**

మండలంలోని సాయిపేట పంచాయతీ ఎర్రబాలెం ఎస్‌టి కాలానీకి చెందిన మహేష్ (19) సోమవారం రాత్రి కుందేలు వేటకు వెళ్లి పొలాల్లో కరెంటు తీగలు తగిలి ఆఖరికి అక్కడే మృతి చెందాడు. కలిగిరి సిఐ ఫిరోజ తెలిపిన వివరాల మేరకు.. ఎర్రబాలెం గ్రామానికి చెందిన చలంచర్ల మహేష్ మధు అనే యువకుడు సోమవారం రాత్రి వేటకు వెళ్లారని, అయితే వరి నారుమళ్లకు పందులు తొక్కుతాయని కొండాపురం గ్రామానికి చెందిన చిన్ని రాగయ్య అనే రైతు నారుమడి చుట్టూ కరెంటు పెట్టి ఉండడంతో వేటకు వెళ్లిన వాళ్లు గమనించకుండా దురదృష్టవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో మృతి చెందారని తెలిపారు. మృతుడు తండ్రి సీనయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే ఇలా చేయడం నేరమని ఎవరైనా పంట పొలాలకు రక్షణగా విద్యుత్ ఏర్పాటు చేసేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతులు తీసుకొని ఊరిలో దండోర వేయించి అటువైపు ఎవరూ వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎవరైనా పంట పొలాలలో ఈ విధంగా విద్యుత్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## యువకుడు మృతి

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**

మైపాడు సముద్ర తీరంలో సముద్ర స్నానానికి వచ్చిన యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. రాజంపేటకు చెందిన యువకుడు సయ్యద్ జావేద్ (26) 9మంది స్నేహితులతో కలిసి మైపాడు సముద్ర స్నానానికి వచ్చాడు. అలలు ఎక్కువగా ఉండడంతో యువకుడు సముద్రంలో గల్లంతయ్యాడు. 20 నిమిషాలపాటు మత్స్యకారులు గాలించారు. కొద్ది సమయంలోనే యువకుడు ఒడ్డుకు కొట్టుకువచ్చాడు. విషయం తెలుసుకున్న కోవూరు సిఐ వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కు తరలించారు.

## రాపూరులో అన్నదానం

**ప్రజాశక్తి-రాపూరు**

మద్దుల మడుగుసమీపం లో వెలసియున్న మహావిష్ణు అయ్యప్ప స్వామి దేవాలయంలో దీక్ష బూనిన అయ్యప్ప స్వాములు, గోవింద, ఆంజనేయ,భవాని, దీక్ష బూనిన స్వాములు అందరికి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదులు సేకరించాలని తెలిపారు.



## విజేతలకు బహుమతులు అందజేత

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**:పండిట్ జవహరలాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం అదాని వరల్డ్ స్కూల్ లో ఘనం గా నిర్వహించడం జరిగింది..విద్యార్థులు, ఉపా ధ్యా యులు, నత్యాలతో పాటలతో అలరించారు. విద్యార్థులు నాటక రూపం అందరిని ఆయకట్టు కున్నాయి. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాచాజీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పిల్లల పై అపారమైన అభిమానాన్ని చూపేవారని అందుకే ఆయన జయంతి ని దేశమంతా బాలలు ఆనందోత్సలా మధ్య జరుపుకుంటామని అలాగే ఆయనకు మొక్కలు గులాబీ చాలా ఇష్టం అంటూ ఈ రోజు ను మనం రేపటి తరానికి పరిపూర్ణ స్వేచ్ఛ వాతావరణ విద్యను, పచ్చని పరిసరాలను ఏర్పాటు చేసుకోవడం లో భాగం గా ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను పాఠశాల ప్రాంగణం లో నాటించడం జరుగుతుంది అని తెలియజేశారు. అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కష్ణపట్నం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు నిర్వహించిన వివిధ కార్య క్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజేష్ రంజన్, రమేష్ బాబు ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## విపరీతమైన పన్నుల భారం.. కమిషనర్‌కు వినతి

**ప్రజాశక్తి-నెల్లూరు సిటీ**: వైసిపి అధికారంలోకి రావడానికి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతమైన పన్నుల భారం మోపి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి నట్టేట ముంచారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన పెంచిన పన్నులను తగ్గించాలని కోరుతూ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి.. తమ నివేదనను ప్రభుత్వానికి పంపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను... గెలిచిన తర్వాత వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. విపరీతంగా అన్నీ రకాల పన్నులు పెరిగి సామాన్యప్రజలు అల్లాడుతుంటే... వారి వైపు మాట్లాడే ప్రజాప్రతినిధులు వైసీపీ ప్రభుత్వంలో లేరా అంటూ ప్రశ్నించారు. ఏమి అనీల్ మాట్లాడితే టికెట్ రాదని భయమా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీ ప్రభుత్వహయాంలో తాము ప్రజల వైపు పోరాడమని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, ప్రసాద్, బాలాజీ, జాఫర్, షరీఫ్, జహీర్, మహేంద్ర రెడ్డి, సుజన, పాల్గొన్నారు.

## నెహ్రూయువ కేంద్ర ఆవిర్భా దినోత్సవం

**ప్రజాశక్తి-నెల్లూరు**:నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్ర ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడా మంతత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ 1972 నవంబర్ 14 ఏర్పాటు చేశారన్నారు. నాటి నుంచి 29 రాష్ట్రాలు 623 జిల్లాలలో నెహ్రూ యువ కేంద్ర కార్యకలాపాలు కొనసాగిస్తుం యువతకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు క్రీడలు సాంస్కతిక కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. వ్యక్తి వికాసానికి దేశ అభివద్ధికి యువతను సంసిద్ధం చేయటం నెహ్రూ యువ కేంద్ర ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ నాగ సాయి సూరి , ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ , జయ ప్రకాష్,వెంకటేశ్వర్లు ,, గీతా, హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పిడి పబ్లిసిటీ ఆఫీసర్ నాగ సాయి సూరి ,మాట్లాడుతూ యువత అపారమైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారని దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందని అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ అభివద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపు నిచ్చారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాశక్తి-నెల్లూరు**:ముత్తుకూరు మండలం, ఈపూరు వెంకన్నపాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సొసైటీ ఫర్ ది అడ్వాన్స్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (ఎస్ఎఎల్ఐఎస్), నెల్లూరు చాప్టర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు "రీడింగ్ హ్యాబిట్స్" సంబంధించి క్విజ్, వ్యాసరచన వకత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ,"హౌ టు ఇంప్రూవ్ రీడింగ్ హ్యాబిట్స్ అమాంగ్ ది చిల్డ్రన్" అనే అంశం పై లెక్చరర్ ఇన్ కామర్స్ అలహరి బాబు రావు మాట్లాడుతూ నిరంతర పుస్తక పఠనం వలన మనలోని మేధాశక్తి అభివద్ధి చెందుతూ ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో శాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్, డాక్టర్ ఈదూరి కిరణ్ కుమార్, సెక్రటరీ డాక్టర్ పి. విజయ మహేష్, ఎస్ఎఎల్ఐఎస్ కమిటీ అడ్వైజర్స్ డాక్టర్. ఎన్. ప్రభాకర్, డాక్టర్. సి హెచ్ నారాయణ రెడ్డి, ఇతర సభ్యులు, పుస్తక పఠనం యొక్క ఉపయోగాలను విద్యార్థులతో, గ్రంథ పాలకులుగా తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మీ ప్రసన్న , బి.వి.సుధాకర్, ఉపాధ్యాయులకు విద్యార్థులు పాల్గొన్నారు.